### గురుకులాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**పరిగి నవంబరు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకులాల్లో విద్యాభి వృద్ధికి కృషి చేస్తుందని, విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో డైట్,కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతానికి పెంచిందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్టేషనరీ వస్తువులను ఎమ్మెల్యే అందించారు. హనుమంతు ముదిరాజ్, ఎల్.కె.ప్రసాద్, పరశురాంరెడ్డి తదితర నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

### రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చౌడాపూర్ విద్యార్థిని ఎంపిక



**చౌడాపూర్ నవంబరు 4 ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.అక్షర తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎన్నికైంది...షీరలో నిర్వహించిన అండర్ జిల్లా కబడ్డీ పోటీలో చౌడాపూర్ జడ్పీహెచ్‌ఎస్ నుంచి పీడి ఇసాక్ ఆధ్వర్యంలో విద్యార్థుల కబడ్డీ బృందం పాల్గొంది. మండల,జిల్లా స్థాయి నుండి అండర్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించి,అక్షర రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు అశోక్ కుమార్, పాఠశాల చైర్మన్ అలివేలు, సలీమ్, వెంకటేష్,.రాము, రాజు, మణికంఠ,గోపాల్ ,బాల్ రాజ్,ప్రభు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



బీసీ సంఘం నేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ శంకర్

## కుల గణనతోనే న్యాయం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మంత్రి శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, నవంబరు 04 : ప్రభాతవార్త** బీసీ కుల గణనతోనే వెనకబడిన తరగతులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈనెల 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైన నేపథ్యంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్య, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో సహా పలువురు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. వెనకబడిన తరగతుల వారి కోసం ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. నేడు బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో రాహుల్ గాంధీ కులగణన నేపథ్యంలో మేధావులు, విద్యార్థి సంఘాలు, వివిధ కుల సంఘాలతో సమావేశం కాబోతున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ధన్యవాదాలు తెలిపిన వారిలో తన సహచర ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, దానం నాగేందర్, కాలె యాదయ్య, పీసీసీ ధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ గౌడ్, పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా?

**ఏడాది కాలంగా బిల్లులు అడిగినా ఇవ్వడంలేదు**

**సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడే వరకు ప్రభుత్వం స్పందించదా..?**

**షాద్‌నగర్‌లో మాజీ సర్పంచుల అరెస్టు.. పోలీస్‌స్టేషన్‌కు తరలింపు**



షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 04) :** పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని కిషన్‌నగర్, చిలకమర్రి, కొండన్నగూడ, కమ్మదనం చిలకమర్రి, వెంకన్నగూడ, భీమారం, కందివనం,రాసుమల్లెగూడ గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు శ్రీశైలం యాదవ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నర్సింలు, లక్ష్మణ్ నాయక్, రాములు నాయక్, శివజ్యోతి, మాధవి రంగయ్యలు ఒక ప్రకటనలో విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్‌నగర్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని వారు ఖండించినట్లు తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని వారు నిలదీశారు. మాజీ సర్పంచుల కుటుంబాలు రోడ్డున పడేదా కా ప్రభుత్వం స్పందించదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యం అరెస్టుల పర్వం కొనసాగుతుందని, పోలీసులతో సమస్యలను అణగదొక్కాలని ప్రభుత్వం చూస్తుందని పేర్కొన్నారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచి నిధులు విడుదల చేయకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**మాజీ సర్పంచుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

ఏడాది కాలంగా అడిగినా పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడం సరికాదు. శాంతియుత నిరసనను పోలీసులతో అణగదొక్కాలనుకోవడం దుర్మార్గం. షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలి. అలాగే వారికి రావాల్సిన బిల్లులను కూడా జాప్యం చేయకుండా విడుదల చేయాలి.



పత్తితో ఉన్న ట్రాక్టర్‌ను నడిపిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు జరగాలి

### పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 04) :** భారతదేశం మొత్తం రైతులపై ఆధారపడిందని, అలాంటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామ శివారులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్‌నగర్ ప్రాంతంలో వర్షాల కారణంగా పత్తి సాగు కాస్త ఇబ్బందికరంగా మారిందని, పత్తి కొనుగోలు కోసం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సీసీఐ కేంద్రాల్లో తేమ శాతం మీదుగా పత్తి కొనుగోలు ఉంటుందని, రైతులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలుళ్ల జరగాలని, పత్తిలో తేమశాతం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో రైతు ప్రభుత్వం నడుస్తుందని, ముఖ్యమంత్రితో పాటు తానూ ఒక రైతునేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. రైతుల నుండి పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని, చిన్న చిన్న సాంకేతిక సమస్యలు తలెత్తినా రైతులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.

## పత్తికొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, నవంబర్ 4, ప్రభాతవార్త :** పత్తికొనుగోలు కేంద్రాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పూడూరు మండల పరిధిలోని సోమన్‌గుర్తి, కండ్లపల్లి శివార్లలోని పత్తి మిల్లులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారీల భారిన పడకుండా రైతులు పండించిన పత్తిని నేరుగా మిల్లులకు తరలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన దరలకు మిల్లు యజమానులు కొనుగోలు చేస్తారని వివరించారు.ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,రాష్ట్రరెడ్డిసంఘం అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వరరెడ్డి,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్,సిసిఐ అధికారులు,మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



పూడూరులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తదితరులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## వరి కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**యాలాల, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం మద్దతు ధరతో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాస్నం, పగిడ్యాల, యాలాల, బెన్నూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధరతో రైతుల నుంచి దాన్యం కొనుగోలుకు పీఏసిఎస్, డిసిఎంఎస్,ఐకేపి అధ్వర్యంలో కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అన్నారు. సాధారణ రకం వరి క్వింటాలుకు రూ.. 2320, సన్నాలకు రూ. 2820 క్వింటాలుకు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ బాల్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మాజీ యంపిపి పురుషోత్తంరావు, మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్, బీసి సెల్ మండల అధ్యక్షులు అమృతప్ప. ఏఎంసి డైరెక్టర్లు మేకల రాజు,నర్సిములు గౌడ్, మొగులప్ప, మాజీ సర్పంచ్ హన్మంతు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు .!

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా వడ్లు, పత్తి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు గన్ని బ్యాగులు ధాన్యం ట్రాన్స్‌పోర్టుకు లారీల కొరత లేకుండా ప్రభుత్వ పరంగా పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దక్కిందని అన్నారు. డిసెంబరు లోపు మిగిలిన రైతులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు. రైతు భరోసా డబ్బులు కూడా డిసెంబరులో విడుదల కాబోతున్నాయని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే వారంలోపు రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు రూ.500బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తూకంలో రైతులకు మోసం జరిగే ప్రసక్తి లేదని, ఆరబెట్టి తెచ్చిన రైతులకు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## సేవాలాల్ మహరాజ్ మందిర్ నిర్మాణానికి సహకరిస్తాం

### ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం ఓమ్లానాయక్ తాండాలో నిర్మిస్తు అర్థాంతరంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ మందిర్ నిర్మాణానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఓమ్లా నాయక్‌తాండాలో పర్యటిస్తున్న మహేందర్‌రెడ్డిని గ్రామస్థులు కలిసి ఆలయ నిర్మాణ ప్రాంతానికి నాయకులు గేమ్యానాయక్, మాజీ సర్పంచ్ రిక్కి బాయి, డిప్యుటి సర్పంచ్ రవి చౌహన్ తదితరులు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా గతంలో మంత్రిగా మహేందర్‌రెడ్డి ఉన్న సందర్భంలో సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించేందుకు సహకరించారని గ్రామస్థులు గుర్తుచేశారు. ఆర్థిక పరిస్థితులు సరిగా లేక అర్థాంతరంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయని వివరించారు. స్పందించిన మహేందర్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి తనవంతు సహకరిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావన కలిగియుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మారెపల్లి మాజీ సర్పంచ్ పి.బలవంతురెడ్డి, సీనియర్‌నాయకులు డివై నర్సిములు, నారాయన్‌గౌడ్, మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, మాజీ యంపిటిసి వై,శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, యువనాయకులు బిర్కట్ రఘు, సిద్దు ఆయ్యా, అగ్గనూర్ సంకేత్, కాంతు, గ్రామస్థులు నర్సింగ్ చౌహన్, పుండరీక్ చౌహన్, డాల్జి, నరేష్, అమర్‌నాథ్, మహేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణం కోసం స్థలం పరిశీలిస్తున్న దృశ్యం

### ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**


**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖా స్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు. పిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) సుధీర్, ఆర్‌డిఓ వాసుచంద్రలతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో 132 దరఖాస్తులు రాగా, భూసమస్యలు, ఇతర సమస్యలకు సంబందించి దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించాలని, వివిద శాఖలను చెందిన ఆర్జీలను సంబందిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యాక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.

## కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4, ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) సుధీర్ అన్నారు. సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఉపాద్యాయులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యాక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విదానాలపై మార్గదర్శకాలను సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. సర్వే నిర్వహించే క్రమంలో ఎన్యుమరేటర్లు సున్నితంగా ప్రవర్తించాలని తెలిపారు. ప్రజల జీవితాలకు సంబందించిన విషయం కాబట్టి ఇంటి యజమాని తెలిపిన వివరాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. ప్రోఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా పొందుపరచాలని సూచించారు. ఎమైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడికరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జాకీర్ ఆహ్మద్ పాల్గొన్నారు.

## నాబార్డ్ సంస్థ రంగారెడ్డి జిల్లా డెవలఫ్‌మెంట్ మేనేజర్ హర్ష రఘురాం



ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాబార్డ్ సంస్థ రంగారెడ్డి జిల్లా డెవలఫ్‌మెంట్ మేనేజర్ డి.హర్ష రఘురాం

**మహేశ్వరం, నవంబర్ 4 ప్రభాతవార్త :** కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ సంస్థ రంగారెడ్డి జిల్లా డెవలఫ్‌మెంట్ మేనేజర్ డి.హర్ష రఘురాం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ కమ్యూనిటీ హాల్‌లో(డ్వాక్రా) స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవఫ్‌మెంట్ ఆధ్వర్యంలో 20 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఉచిత శిక్షణ శిబిరాలను స్వయం సహాక సంఘాల మహిళలు 20 రోజుల పాటు ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి కర్రల చంద్రయ్య ముదిరాజ్, ప్రేమలత లాజర్, సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలఫ్‌మెంట్ ట్రెజరర్ రమేష్, రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ షేక్‌హాజీ బాబా, కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సవిత, మహిళా కో ఆర్డీనేటర్ సత్యవేది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేద్దాం

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 4 ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేద్దామని మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో జరగనున్న కులగణన సర్వేకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు(మంగళవారం) రానున్నారని తెలిపారు. కావున రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు బేగంపేట విమానాశ్రయానికి తరలివెళ్దామని తెలిపారు. నేడు మధ్యాహ్నం 1 గంటలకు పార్టీ శ్రేణులు తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకోవాలన్నారు. అక్కడ నుండి బేగంపేట ఎయిర్ పోర్టుకు భారీ కాన్వాయ్‌లో తరలివెళ్లి మన ప్రియతమ నేత రాహుల్ గాంధీకి స్వాగతం పలుకుదామన్నారు.

## గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలి : అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లాప్రతినిధి,నవంబర్4,ప్రభాతవార్త :** సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రూప్–3 పరీక్షకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి గ్రూప్–3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా నవంబర్ 17,18 తేదిలలో గ్రూప్–3 పరీక్షలు నిర్వహించేందుకు 31కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు.వికారాబాద్‌లో 20,తాండూర్‌లో 11పరీక్ష కేంద్రాలలో మొత్తం 10196మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్‌లు,శాఖపరమైన అధికారు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షపత్రాను తరలిం చేందుకు బందోబస్తు,ఎస్కార్ట్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా సూపరింటెండెంట్ కార్యలయంలో పరీక్ష పత్రాలను భద్రపరచే స్ట్రాంగ్ రేమ్‌ను అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి ఇతర అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమీషన్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేంద్రకుమార్,అసిస్టెంట్ రీజినల్ కోఅర్డినేటర్లు అరవింద్‌రెడ్డి, సుధీర్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ తదితరులు పాల్గోన్నారు.

**ఆరు మంది విద్యార్థులను చితకబాదిన**

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**శామీర్‌పేట, నవంబరు 4, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల కేంద్రంలోని సెయింట్‌పాల్స్ ప్రైవేట్ స్కూల్‌లో చదువుకుంటున్న ఆరు మంది విద్యార్థులను ఉపాధ్యాయులు చితకబాదిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఆ విద్యార్థులు అదే పాఠశాలలో చదువుకుంటూ అదే స్కూల్ హాస్టల్‌లో ఉంటున్నారు. అయితే శామీర్‌పేట పోలీసుల, బాధిత విద్యార్థుల,పేరెంట్స్ వారి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 28న పరీక్షలు ముగియటంతో ఆ తరువాత ఆడుకుంటామని మాకు క్రీడా స్థలంకు వెళ్లటానికి అనమతి ఇవ్వాలని ఆ విద్యార్థులు ఉపాధ్యాయులను అడిగారు. ఆ ఉపాధ్యాయులు అనుమతి ఇవ్వకపోవటంతో మరో మారు అడుగగా ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయురాలు రఫీ వెదురు కర్రలతో విద్యార్థుల తొడలపై, మెడ,వీపు ఇతర శరీరభాగాలపై తీవ్రంగ గాయాలు అయ్యే విధంగ కొట్టారని అన్నారు. అలాగే ఆ స్కూల్ చైర్మన్ కుమారుడు అభిలాష్ కూడ ఆ ఆరుగురు విద్యార్థులను గదిలో బంధించి చితకబాదినట్లు విద్యార్థులు,కుటుంబీకులు ఆవేదనతో వెల్లడించారు. ఎవరికైనా చెబితే చంపేస్తామని విద్యార్థులను ఆయన బెదిరించారని అన్నారు. గత నెల 31వ తేదీన తల్లిదండ్రుల సమావేశం ఆ స్కూల్‌లో ఉండటంతో హాస్టల్‌కు వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాలను బాధిత విద్యార్థులు వివరించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులను చితకబాదిన వారిపై శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థులను చితకబాదిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో వారు పోలీసులను కోరారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


విద్యార్థి వీరేశంను సన్మానిస్తున్న కడా ప్రత్యేకాధికారి

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి
### కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

**కొడంగల్, నవంబర్ 4(ప్రభాతవార్త** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర విద్యార్థి రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ నబర్చిన వీరేష్‌తో పాటు వ్యాయమ ఉపాద్యాయుడిని కడా ప్రత్యేకాధికారి ఘనంగా సనా ్మనించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీరేశంను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటు క్రీడల్లో రాణించి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని అన్నారు. అందుకు కావాల్సి ఏ సహాయ సహకారాలు అందించడానికి సిద ్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మేన్ రాజేష్‌రెడ్డి, కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్‌లతో పాటు ఎంఈఓ రాంరెడ్డి, ప్రధానోపాద్యాయుడు మురళి, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
### తహశీల్దార్ విజయ్‌కుమార్


మాట్లాడుతున్న తహశీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్, నవంబర్ 4(ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ అన్నారు. సోమవారం కొడంగల్‌లో సమగ్ర ఇంటింటి సర్వేపై ఎన్యూమరేటర్‌లకు నిర్వహించిన శిక్షణ హాజరై మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఇంటింటి వెళ్ళి సమగ్ర వివరాలు సేకరించాలని అన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు ఇతరాత్ర అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్యూమరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు దవఖాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి


లాల్‌పహాడ్ సూర్య ధవఖానాలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్య అధికారి విజయలక్ష్మి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో గల ప్రైవేటు ధవఖానలను సోమవారం జిల్లా వైద్య అధికారి విజయలక్ష్మి తనిఖి చేశారు. చౌదరిగూడ గ్రామంలో గల ఆర్ఎంపి డాక్టర్లు పరిమితికి మించి ప్రజలకు వైద్యం చేయరాదని ఆదేశించారు. కేవలం చత్రస చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. రోగులను ప్రభుత్వ ధవఖానాకు పంపాలని సూచించారు. లాల్‌పహాడ్ గల సూర్య ధవాఖాన సిబ్బందిపై ఆమె ఆగ్రహాం వ్యక్తం చేశారు. పరిమితులకు మించి వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో అడుకోవద్దని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడ్డ బైక్ దొంగలు
### బైకు దొంగల అరెస్టు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఇద్దరు బైకు దొంగలను అరెస్టు చేశారు. సిఐ సత్యనాయణ తెలిపిన వివరాల మేరకు.. ఎస్ఐ చందర్ నాయక్ వాహనాలు తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. గుగులోతు అంజి(18), మూల అజేందర్(24) అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. వీరిద్దరు ఆరునెలల క్రితం మిత్రులుగా మారారని జల్సాలకు అలవాటు పడి బైకులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. కేసు దర్యాప్తులో ఉంది.

## కార్తీక సోమవారం అన్నప్రసాద వితరణ


అన్నప్రసాద వితరణ చేస్తున్న నాగరాజు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయం కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పూల నాగరాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. దేవాలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, కంట్లం శివకుమార్‌ల ఆధ ్వర్యంలో ఆలయంలో కార్తీక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిసోమవారం అన్నప్రసాద వితరణ నిర్వహిస్తామని దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి. భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు సహకారం అందించాలని వారు కోరారు.

# అంతా నా ఇష్టం.!

**మున్సిపాలిటీలో ఇష్టాను సారంగా నిధుల కేటాయింపు**

- నిధుల కేటాయింపుపై మున్సిపాలిటీ ప్రజల సర్వత్రా విమర్శలు
- డ్రైనేజి వ్యవస్త లేక అవస్తలు పడుతున్న భాగ్యనగర్ కాలనీ వాసులు
- మున్సిపల్ పాలకవర్గంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు


భాగ్యనగర్ కాలనీలో ఏరులైపారుతున్న డ్రైనేజి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వం మారింది.. ఎమ్మెల్యే మారారు..వారూ పార్టీ మారారు..పైగా ఈ వచ్చే నెలాఖరులో పదవినుండి దిగనున్నారు. మున్సిపాలిటీలో అంతా తాను చెప్పినట్లే వినాలి.. తాను కేటాయించిన అభివృద్ధి పనులే జరగాలి.. వాటికే తాను చెప్పినంత నిధులు కేటాయిం చాలి. ఇది ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జరుగు తున్న ఓ ప్రజాప్రతినిధి వ్యవహార మంటూ ప్రజలు కోడై కూస్తున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి అవినీతి పరాకాష్టకు చేరిం దంటూ విమర్శలు గుప్పుమంటున్నాయి. అసలు అభివృద్ధి అంటే ఎంటిది.. ఎట్లుంటది అని ప్రజలు ప్రశ్నించే స్థాయికి చేరిందంటే..పాలకవర్గం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

**మున్సిపాలిటా.. గ్రామ పంచాయితా..**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధిలో గ్రామ పంచాయితీలతో కూడ పోటి పడలేక పోతుంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఓ యూనివర్శిటి..పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు.. వందల సంఖ్యలో కమర్శియల్ కాంప్లెక్సు లు.. వందల సంఖ్యలో గృహాలతో కోట్ల రూపాయల ట్యాక్సు లు వస్తున్నా అభివృద్ధి ఏమాత్రం కనిపించదు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రధానంగా రెవెన్యూ వచ్చే భాగ్యనగర్ కాలనీలో కనిసం డ్రైనేజి వ్యవస్త లేక ప్రజలు అవస్తలు పడుతుంటే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 22వ వార్డులో రూ.కోటి ముప్పైఐదు లక్షలతో మల్టిపర్పస్ కమ్యూ నిటీ హాల్ అవసర పడ్డదట..ఇది పాలవర్గానికి అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధి అంటూ ప్రజలు ఘాటైన విమర్శలు చేస్తున్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**
**- భాగ్యనగర్ కాలనీవాసులు**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పాలకవర్గానికి అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. తమ కాలనీలో నూతన నిర్మాణాలు చేపట్టాలంటే రూ.లక్షల్లో ఖర్చు చేసి అనుమతులు తీసుకోవాలి. నిర్మాణం పూర్తయ్యాక వేల రూపాయలు ట్యాక్సు లు కట్టాలి. కాని ప్రజలకు కల్పించా ల్సి న మౌలిక వసతులు మాత్రం శూన్యమని పాల కవర్గంపై కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలో అండర్ డ్రైనేజి నిర్మిచకపోతే మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తమని హెచ్చరిస్తున్నారు.

**గ్రామపంచాయితీ వెంచర్లల్లో అభివృద్ధి చేయం**
**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమీషనర్ రవీంద్ర సాగర్**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీ ఇల్లీగల్ వెంచర్ ఆ కాలనీలో అభివృద్ధి చేయం. ఇల్లీగల్ వెంచర్లల్లో అభివృద్ధి కావాలంటే కాలనీ వాసులు 40% ప్రభుత్వం 60% నిధులు కేటాయించాలి. లేకపోతే అభివృద్ధి జరగదు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రూ.8.09కోట్లతో అభివృద్ధి పనులకు నేడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్‌పర్సె న్ కప్పరి స్రవంతిచందు ఓ ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు


ప్రత్యేక తరగతిలో చదవుకుంటున్న విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. విద్యార్థులకు ఉదయం 8:30ల నుంచి 9:15ల వరకు సాయత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె పెర్కోన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణీత సాదించే విదంగ కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## మాజీ సర్పంచ్‌లను అరెస్టు అప్రజాస్వామికం

**చిన్నకోడూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సర్పంచ్‌లకు ఇచ్చిన మాటను మర్చిపోయి వారు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండా అడుగుదామని హైదారాబాద్‌కు వెళ్తే అక్రమంగా అరెస్టులు చేయించడం సరికాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌లు, కొండం రవీందర్‌రెడ్డిలు ప్రభుత్వం పై విరుచకపడ్డారు. సోమవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. మాజీ సర్పంచ్‌లకు రావాల్సి న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సిఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమవుతున్నారని మండిపడ్డారు. అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తే నేటికీ బిల్లులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్‌ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని హెచ్చరించారు.

## అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి : బిజెపి

**చిన్నకోడూరు, నవంబరు 4, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుందని బిజెపి మండల అధికార ప్రతినిధి ఏనుగుల సాయికిరణ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అర్హులైన రైతులలో సగానికి మాత్రమే రైతు రుణ మాఫీ జరిగిందని అర్హులైన ప్రతి రైతుకు రుణా మాఫీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రజల పక్షణ పోరాటం చేస్తామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

**వెల్దుర్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాలలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, సీఈవో సిద్ధయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసోపొవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు

**వెల్దుర్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** మండలంలోని తాజా మాజీ సర్పంచులు గతంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అందుకు గాను సోమవారం హైదరాబాద్‌లో ధర్నా కార్యక్రమం ఉండగా, ఆ కార్యక్రమానికి వెళ్లకుండా తాజా మాజీ సర్పంచులు మల్లేశం గౌడ్, శంకర్ రెడ్డి, కృష్ణలను ముందుస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వారి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు.

## కార్తీక మాస ఉత్సవాలను ప్రారంభించిన అడెల్లి రవీందర్

**అమీన్‌పూర్, నవంబరు 4 ప్రభాతవార్త:** కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు తెల్లవారు జాము నుండి శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీభ్రమరాంబ సహిత శంబు లింగేశ్వర స్వామి దేవస్థానం బీరంగూడలో కార్తీక మాస ఉత్సవాలు ఆకాశ జ్యోతిని వెలిగించి ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆలయ ధర్మకర్త అడెల్లి రవీందర్, ప్రధాన అర్చకులు శ్రవణ్ పంతులు. కార్తీక సోమవారం సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తెల్లవారు జాము నుంచే విచ్చేసి ప్రత్యేక పూజలతో పాటు ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారికి రుద్రాభిషేకం, అభిషేకాలు నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ పెద్దఎత్తున భక్తులు విచ్చేసి దర్శనం చేసుకోవడంతో వారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## బిల్లులు చెల్లించమంటే అరెస్టు చేస్తారా...!?
### మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4,ప్రభాతవార్త** తాము గ్రామాలకు ప్రథమ పౌరులుగా ఎన్నికై గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనుల బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న నేప ధ్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం తో విషయం తెలుసుకున్న ప్రభుత్వం బిల్లుల విషయంలో మాట్లాడకుండా పోలీసులతో వారిని అరెస్ట్ చేయించడాన్ని మాజీ సర్పంచ్‌ల ఫోరం మం డల అధ్యక్షుడు గంగం మధన్‌మోహన్‌రెడ్డి మండి పడ్డారు. అరెస్ట్ అయిన సర్పంచ్‌లతో కలసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమకు రావాల్సి న పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ శాంతియుతం గా నిరసన వ్యక్తం చేసేందుకు సెక్రటరేట్‌కు వెళ్ల కుండా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకుంటే తాము అభివృద్ధి కోసం చేసిన అప్పులు ఎవరు కడతారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం ఇప్పటి కైనా ఆలోచన చేసి వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అరెస్టయినవారిలో మాజీ సర్పం చ్‌లు తోడేటి రమేష్, బత్తుల శ్రీనివాస్, బత్తుల మల్లయ్య, సంపత్ పాల్గొన్నారు.

## సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని అమ్ముకోవాలి
### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**కొండపాక, నవంబరు 4, ప్రభాతవార్త :** పత్తి రైతులు దళారులను ఆశ్ర యించకుండా నేరుగా సిసిఐ కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పోందాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దు ్ల్ హమీద్ సూచించారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతి జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఇంటి వద్దే ఆరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 శాతంలోపు ఉండేలా చూసుకోవాలన్నారు. 8 శాతం తేమ ఉంటే రూ॥ 7521 ప్రభుత్వ ం మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. పత్తి కొనుగోలు వివరాలు తెలుసుకొనుటకు 8897281111 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. పత్తిని అమ్మకానికి తెచ్చే రైతులు పట్టదారు పాసు పుస్తకం, అకౌంట్ బుక్, అధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకురావాలన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి
### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించేందుకు ఏర్పాటుచేసే కొనుగోలు సెంటర్లపై ప్రభుత్వానికి పట్టింపులేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శ రాములు మండిపడ్డారు. సోమవారం మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్లే ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని విమర్శించారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఇంటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: తహసీల్దార్

**ధూల్‌మిట్ట, నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న సమగ్ర ఇంటి సర్వేలో పాల్గొనే అధికారులకు సోమవారం ధూళ్‌మిట్ట లోని రైతువేదికలో తహసీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వేలో అధికారులు తప్పులు లేకుండా పకడ్బందీ గా చూసుకోవాలని సూచించారు. సర్వే సమయంలో ప్రతి అధికారి కుటుంబం లో ఉండే ప్రతీ ఒక్కరి వివరాలతోపాటు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు వరం ఉచిత చేపపిల్లల పంపిణీ

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త :** మత్స్యకారులకు వరం ఉచిత చేపపిల్లల పంపిణీ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వార మత్స్యకారులకు ఉచితంగా వచ్చిన రూ 1లక్ష 50వేల విలువ చేసే చేపపిల్లలు పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో వొదిలారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు లావణ్యసది, కల్పన శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, మత్స్య సహకార సంఘంనాయకులు సురేష్, పెండ్యాల ఐలయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

## కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయం
### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాలస్వామి

**మిరుదొడ్డి, నవంబరు 4, ప్రభాతవార్త :** దేశ భవిష్యత్ కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని..రానున్న రోజుల్లో కమ్యూనిస్టులకు పూర్వవైభవం రావడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, రాళ్లబండి శశిధర్‌లు అన్నారు. సిపిఎం పార్టీ మండల శాఖ 6వ మహాసభలను సిపిఎం శాఖ కార్యదర్శి ఇదారి క్రాంతి, పార బాలపోశయ్య, సత్యనారాయణల అధ్యక్షతన సోమవారం రుద్రారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు పెద్ద పీట వేస్తూ పేదలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు దళితులు, గిరిజ నులు, పేదలు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరుగిపోతున్నాయ న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులతో సతమతమవు తున్నారని ప్రభుత్వాలు స్పందించి ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, క్రాంతి, బాలపోశయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, స్వామి, నాగరాజు, నాంపల్లి శ్రీనివాస్, షఫీ, షాదుల్, అమృత. రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):**

సర్పంచుల పదవీకాలం పూర్తయి 11నెలలు గడు స్తున్నా ఇప్పటివరకు గ్రామంలో అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవం సిగ్గుచేటని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు కాం ట్రాక్టర్లకు చెల్లిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమానపర్చడమే అన్నారు. సర్పంచుల బిల్లులుచెల్లించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కలవడానికి ప్రయత్నంచేస్తున్న సర్పంచులను అరెస్ట్ చేయడం సరైందికాదన్నారు.

ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు సర్పంచులపై ప్రేమ ఒలకబోసి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచు లను చిన్నచూపు చూడడం సిగ్గుచేటన్నారు. ప్రభు త్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నంచేస్తున్న సర్పంచులను అక్రమంగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్ల లో నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు. సర్పం చుల పదవికాలం పూర్తయి 11నెలలు గడిచినా ఎన్ని కలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, తక్షణమే ఎన్నికలు నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

**మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్**

పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువడానికి వెళ్తున్న గజ్వేల్ మండ లంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. అరెస్టయినవారిలో బయ్యారం, దాతర్‌పల్లి, అక్కారం, అనంతరావుపల్లి, ర్యాగట్లపల్లి, కోమటిబండ, బంగ్లావెంకటాపూర్ మాజీ సర్పంచులు ఉన్నారు.

## బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు అక్కన్నపేట మాజీ సర్పంచ్‌లు

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌ల ఫోరం పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలు దేరిన అక్కన్నపేట మండల మాజీ సర్పంచ్‌లను సిద్దిపేట నుండి హైదరాబాద్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై పోలీసులు అరెస్టుచేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో అక్కన్నపేట మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

## సమగ్ర ఇంటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను అధికారులు పకడ్బంది గా చేయాలని ఆర్డీవో రాంమూర్తి అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని సమీకృత భవన సముదాయ కార్యాలయంలో నిర్వ హించనున్న సర్వేలో పాల్గొనే అన్నిశాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేల గురించి అధికారులు అందరు అవగాహన కలిగి ఉండాలని, సర్వేలో వారు పాటించాల్సి న విషయాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, మండల ప్రజాపరిషత్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్‌ల అందజేత

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** మండలంలోని పుల్ నాయక్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన(పిఏసిఎస్) సింగిల్‌విండో డైరెక్టర్ భూక్య తిరుపతినాయక్ టై, బెల్ట్, ఐడి కార్డులు, భూక్య సంపత్ నాయక్‌లు స్టేషనరీలను ప్రధానోపా ధ్యాయులు శివప్రసాద్‌తో ఆధ్వర్యంలో సోమవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ విద్యార్థులకు సొంత కర్చులతో టై, బెల్ట్, ఐడి కార్డుల తో పాటు స్టేషనరీ అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ భాగస్వామ్యం ద్వారానే ప్రభుత్వ పాఠశాలు అభివృద్ధి చెందు తాయన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు పాల్గొన్నారు.

## కాస్మొటిక్ చార్జీల పెంపుపై విద్యార్థుల సంబరాలు

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ, బిసి, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం పట్ల సంబరాలు జరుపుకు న్నారు. ఈ నేపధ్యంలో సోమవారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రిన్సిపాల్ సత్యలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి కేక్ కట్‌చేసి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థు లకు అందించే చార్జీలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకుల సొసైటీ కార్యదర్శులకు ప్రిన్సిపాల్ వీణచందన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు వల్లపు రాజు, భూక్య పరోజన, ఎండి హస్సన్, బిక్యానాయక్, అనిల్‌గౌడ్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ సస్పెన్షన్ ఎత్తివేయాలి
### -టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరే షన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తి వేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ గ్రామంలో విత్తనాల ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా, రైతులకు అండ గా నిలబడి నిరాహారదీక్షలో పాల్గొన్నాడని విజయ్‌కుమార్‌ను సస్పెండ్ చేయ డం హాస్యాస్పదమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం టిపిటిఎఫ్ పనిచేస్తుందన్నారు. విజయ్‌కుమార్ పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్, హరీష్‌రావు చేసిన తప్పులు
## కాంగ్రెస్‌కు అంటగట్టడం సిగ్గుచేటు : సర్దార్‌ఖాన్

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్, హరీష్‌రావులు చేసిన పాపాలు అన్నింటినీ కాంగ్రెస్‌కు అంటగడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ ఆరోపించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ మామ కెసిఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నిం చిన ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటినీ సిఎం రేవంత్‌రెడ్డిపై వేస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు సొంత డబ్బు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేయగా ఆ మంచి పనులను బిఆర్ఎస్ ఖాతాలో వేసుకున్నప్పటికీ నిధులు మాత్రం మంజూరు చేయలేదని ఎద్దేవ చేశారు. గతంలో అప్పులపాలై కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసు కున్న విషయాన్ని గుర్తుచేశారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని, ఇప్పటికైనా ప్రతిపక్షనాయకులు బుద్ది తెచ్చుకోవాలని హితవు పలికారు. అలాగే అవసరమున్న ప్రతిచోటా ధాన్యం, సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక రైతులను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతు బీమా ప్రొసీడింగ్ అందజేసిన నర్సారెడ్డి

**గజ్వేల్, నవంబరు 4 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన రైతు బీమా రూ.5 లక్షల ప్రొసీడింగ్‌ను సోమవారం రైతు తనీష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ అహ్మదీపూర్ గ్రామానికి చెందిన రైతు బోగరి సునీత మృతి చెందడంతో ఆమె భర్తకు రైతు బీమా ద్వారా రూ.5 లక్షలు అందించినట్లు తెలిపారు. ఆయన వెంట గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, గజ్వేల్ మండల వ్యవసాయాధికారి నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ రామాగౌడ్, కరుణాకర్‌రెడ్డి, నర్సా గౌడ్, బాల రాజుగౌడ్, అంజాగౌడ్, రామచంద్రా రెడ్డి, మంద నర్సిం లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డ్స్, టై, బెల్టుల పంపిణీ

**మర్కుక్, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం తుమ్మల సత్యనారాయణ సౌజన్యంతో 80 మంది విద్యార్థిని, విద్యార్థులు తమ సొంత ఖర్చులతో టై, ఐడి కార్డు, బెల్టులతో పాటు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కూచిరెడ్డి దాత సత్యనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలోనే క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందిపుచ్చుకున్నట్లయితే ఉన్నత స్థాయిలో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొత్త నరేందర్‌రెడ్డి, తుమ్మ కుమార్, మధు, సృజన, పద్మజ, మాజీ సర్పంచ్ నర్సింలు, కనకరాజు, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎల్‌వోసిని అందజేస్తున్న మండల అధ్యక్షుడు మన్‌సింగ్ విజయభాస్కర్

## బాధితుడికి ఎల్ఓసి అందజేత

**ధారూర్, నవంబర్ 4, ప్రభాతవార్త** పేదల ఆనారోగ్యం బారిన పడితే వైద్యం చేయించుకునే పరిస్థితిలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మన్‌సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలమేరకు వికారాబాద్‌లో ప్రజాభవన్ (క్యాంప్ కార్యాలయం) మండల పరిధిలోని మోమిన్‌ఖుర్ద్ గ్రామానికి చెందిన రత్నమ్మ అనారోగ్య కారాణాల వల్ల ఆసుపత్రిలోచికిత్స నిమిత్తం వారికుటుంబ సభ్యులకు గ్రామ నాయకులతో కలిసి ఎల్‌ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం షమిమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి

**ఏఎంసి చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి**



పత్తి రైతులకు టోకెన్ అందిస్తున్న విజయ భాస్కర్‌రెడ్డి

**ధారూర్, నవంబర్ 4, ప్రభాతవార్త** మిల్లుకు వచ్చిన రైతులకు ఇబ్బందులు పడకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. సోవవారం మండల పరిధిలోని నాగసమందర్ గ్రామ శివారులో ఉన్న సాయిబాబా ఆగ్రో పత్తి మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దమ్మ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్ డైరెక్టర్ రాము నాయకులు యాదగిరి భాను తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం: సీఐ

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** గుర్తుతెలియని యాచకుని మృతదేహాన్ని సోమవారం స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డు అంబేద్కర్‌నగర్‌లోని మహంకాళీ ఆలయ సమీపంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని శవాని న్ని పరిశీలించారు. మృతుడు దాదాపు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటాడని, ఆకుపచ్చ రంగు కల్గిన నెక్‌టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు, గోధుమరంగు టవల్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడు వికలాంగుడై యాచకుని లాగా కనిపిస్తున్నాడని ఎవరికైన సంబంధించిన వ్యక్తి అయితే ఘట్‌కేసర్ సీఐ నెం: 8712662178, ఎస్ఐ నెం: 8712662184 లకు తెలియజేయాలని సూచించారు.

## జిల్లా క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు



బహుమతులు అందుకున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా క్రీడాపోటీల్లో సత్తాచాటి బహుమతులు అందుకున్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 43వ అంతర్‌జిల్లా క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ఆటతీరును ప్రదర్శించారు. వాలీబాల్‌లో ప్రథమ, కబడ్డీలో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకొని బహుమతులను అందుకున్నారు. ఎస్‌జిఎఫ్ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల పీడీ లక్ష్మిలను ప్రధానోపాధ్యాయులు పి.రాములు అభినందించారు.

## తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించిన..డిఇఓ

**శామీర్‌పేట, నవంబరు 4, ప్రభాతవార్త**

తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గచ్చిబౌలిలోని సిసిఆర్‌టిలో జరిగిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో గ్రూపు డ్యాన్స్ విభాగంలో అత్యుత్తమంగ ప్రదర్శన చేసినందున గుర్తించి మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) విజయకుమారి అభినందించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీల్లో పాల్గొని ప్రతిభచాటటంతో డిఇఓ కార్యాలయంలో ఆ విద్యార్థులను డిఇఓ విజయకుమారి ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు సంధ్య, సాయి హర్షిత, అనుష్క, పార్వతి, శిరీషలను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను డిఇఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఇఓ వసంతకుమారి, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, తిరుమలేశ్, పద్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**మేడ్చల్ జిల్లా ఉపగణాంక అధికారి బాలమణి**

**శామీర్‌పేట, నవంబరు 4,ప్రభాతవార్త**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బంధీగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా ఉపగణాంక అధికారి బాలమణి సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వాహణకు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా ఉప గణాంక అధికారి బాలమణి మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, పర్యవేక్షకులు సర్వేను పకడ్బంధీగ నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటింటా సర్వేను సక్రమంగ నిర్వహించాలని ఆమె వారికి సూచించారు. ఎన్యుమరేషన్ సూపర్‌వైజర్లకు, ఎన్నుమరేషన్ బ్లాక్ ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని కూడ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని వృద్ధురాలు మృతి

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఆటో ఢీకొని ఓవృద్దురాలికి తీవ్ర గాయాలై మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన కుంభం రాములమ్మ (95) ఆదివారం ఉదయం తన ఇంటి ముందు కుర్చుని ఉంది. అదే కాలనికి చెందిన ఆటోడ్రైవర్ మహమ్మద్‌ఖాజా గరీబ్ నవాబ్‌ఆటోను నిర్లక్ష్యంగా నడుపుతూ రాములమ్మ ఇంటి ముందు నిలిపి ఉన్న హోండా యాక్టివాను ఢీకొట్టడంతో యాక్టివా ఆమె మీద పడగా తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్‌స్పెక్టర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు సేవలు భేష్

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే జూపాల్ యాదవ్**

**కడ్తాల్,నవంబరు 4 ప్రభాతవార్త :** రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీఎమ్మెల్యే జూపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ గిడ్డంగుల ఛైర్మన్ రజిని సాయిచంద్, మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నాలుగో వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సబితా ఇంద్రారెడ్డి, జూపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, రజిని సాయిచంద్, ఉప్పల వెం కటేష్ హాజరయ్యారు. ముందుగా రాధాకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్యం, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేష్ గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, మాజీ జడ్పీటిసిలు విజితరెడ్డి, అనురాధ పత్యనాయక్, రాధాకృష్ణ, ట్రస్టు ఛైర్మన్ సతీమణి జర్పుల శారద, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహారెడ్డి, మాదారం మాజీ సర్పంచ్‌లు భారతమ్మ నరసింహగౌడ్, సులోచన సాయిలు పాల్గొన్నారు.

## తాండూరులో పేకాట కలవరం ..!

**ఏడుగురిపై కేసు.. రూ.80వేల స్వాదీనం ..?**

**ఫోటోలు, వివరాలు బహిర్గతం చేసేందకు నిరాకరణ**




తాండూరు పట్టణ పోలీస్‌స్టేషన్

**తాండూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో పేకాట రాయుళ్ల ఘటన కలవరం రేపింది. పట్టణంలో గుట్టుగా ఆడుతున్న పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఏడుగురు పేకాట రాయుళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని.. వారి నుండి రూ.80వేలు నగదు స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా పోలీసులు తెలిపారు. పట్టుబడిన పేకాట రాయుళ్ల అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నట్లు పట్టణంలో పుకార్లు షికార్లు చేశాయి. తాండూరు పట్టణంలోని నెహ్రూగంజ్‌లో ఆదివారం రాత్రి టాస్స్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 7గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని, రూ.80వేల నగదును స్వాదీనం చేసుకున్నారు. అయితే, పోలీసులు పేకాట రాయుళ్ల ఫోటోలు, వారి వివరాలు బహిర్గతం చేసేందకు నిరాకరించారు. ఈ సంఘటన తాండూరులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పట్టణ పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బడా నాయకులు, వ్యాపారులు ఉండటంతో విషయాన్ని బయటకు రానీయకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల చిన్న చిన్న పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు ఆరగంటలోనే వారి ఫోటోలు, వివరాలను బహిర్గతం చేశారని.. ఆదివారం రాత్రి జరిగిన పేకాట స్థావరంపై దాడులలో పట్టుబడిన వారి ఫోటోలు.. వివరాలు బహిర్గతం చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాండూరు పట్టణంలో జరిగే చట్టవ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా టాస్స్‌ఫోర్స్ పోలీసుల దాడులతోనే బహిర్గతమవుతున్నాయని.. పట్టణ పోలీసులు మాత్రం అక్రమాల కట్టడిలో నిమ్మకునీరేత్తినట్లు వ్యవహారిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఆలయంలో రైతు సంఘ నేతల పూజలు



ఆలయం పూజల్లో పాల్గొన్న జిల్లా రైతు సంఘం నేతలు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున దేవాలయంలో రైతు సంఘాల నేతలు ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం కావడంతో ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్ ఆహ్వానం మేరకు వారు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు జరిపారు. జిల్లా రైతు సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు వంగ పెంటారెడ్డి, అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి, కార్యదర్శి సంగిశెట్టి అంజనేయులు ఆలయాన్ని సందర్శించి అభివృద్ధిపై చర్చించారు. దాతల సహకారంతో ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. ధర్మకర్తలు కంట్లం శివకుమార్, మాజీ ఎంపిటిసి గట్టగళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచవటి పార్కులో మార్నింగ్ వాకర్స్ వద్ద టికెట్ చార్జీలు వసూలు చేయొద్దు : బిజెపి నాయకుడు రాజిరెడ్డి

**శంషాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిదిలోని ఎయిర్‌పోర్టు కాలనీలో ఉన్న పంచవటి పార్కుకు వచ్చే మార్నింగ్ వాకర్స్ వద్ద టికెట్స్ డబ్బులు వసూలు చేయవద్దని శంషాబాద్ మున్సిపల్ బిజెపి నాయకుడు కొత్త కాపు రాజిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచవటి పార్కు ఏర్పాటు చేసి దాదాపు ఎనిమిది సంవత్సరాలు పూర్తయిందని స్థానికంగా ఉంటున్న ఎయిర్‌పోర్టు భూ నిర్వాసితులు పార్కుకోసం భూములు ఇచ్చిన కొత్వాల్ గూడ వాసులు దాదాపు ఎనిమిది సంవత్స రాల నుంచి ప్రతిరోజు ఉదయం 5 గంటలనుంచి 8 గంటల వరకు వారి వారి సమయాను కూలాన్ని బట్టి మార్నింగ్ వాకింగ్ చేస్తున్నారని తెలిపారు. ఎయిర్‌పోర్టు భూనిర్వాసితులు భూముల కేటాయించిన కొత్వాల్‌గూడ వాసులు మార్నింగ్ వాకింగ్ చేసుకుంటే వారి వద్ద ఎలాంటి వసూలు చేయమని గతంలో అటవిశాఖ అధికారులు తెలిపినట్లు రాజిరెడ్డి వివరించారు. ఇదిలా ఉండగా ఇటీవల వచ్చిన ఓ అధికారి మార్నింగ్ వాకింగ్ చేసే వాళ్లు తప్పకుండా డబ్బులు చెల్లించాల్సిందేనని బలవంతపెడుతున్నారని తెలిపారు. ఫీజు వసూలు చేయాలనే నిర్ణయంపై అటవీశాఖ అధికారులు పునరాలోచన చేయాలని స్థానికులకు మినహాయింపు కల్పించాలని కోరారు.

## పిహెచ్‌డి పట్టా పొందిన సోమ్లా నాయక్



**కొడంగల్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకునిగా బోధన నిర్వహిస్తున్న సోమ్లా నాయక్‌కు బంజా రాల సాంఘిక ఆర్థిక పరిస్థితులు నల్గొండ జిల్లా అనే అంశంపై డాక్టర్ ఎమ్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పిహెచ్‌డి పట్టా పొందారు. ఐదు సంవత్సరాలలో తన పరిశోధన పూర్తి చేసుకున్న సందర్భంగా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు. పిహెచ్‌డి పట్టా అందుకోవడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఫియా ఖానం వైస్ ప్రిన్సిపల్ రాంబాబు అధ్యాపక బృందం బంధుమిత్రులు స్నేహితులు అయనను అభినందించారు.

## ఘనంగా సదర్ ఉత్సవం..పాల్గొన్న ఎంపీ



మక్తాలో సదర్ ఉత్సవంలో పాల్గొన్న ఎంపీ రాజేందర్

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** చౌదరిగూడ మక్తా కౌలస్యనగర్‌లో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు కొత్త బాలుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దీపావళీ సందర్భంగా ప్రతియేటా ఇక్కడ సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా దున్నపోతులను అలంకరించి యాదవ సంఘం సభ్యులు విన్యాసాలు చేయించారు. మిరుమిట్లు గొల్పే శబ్దాలతో బాణాసంచా కాల్చుతూ ఆనందాన్ని పంచుకున్నారు. శాలువా, తలపాగలతో బాలుయాదవ్ అతిథులను సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మానవళీ మనుగడకు పశుపక్షాదులు దోహపడుతాయన్నారు. ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో ఉంటుందని తెలిపారు. దీపావళీ అనంతరం సదర్ ఉత్సవాలను యాదవులు జరుపడం సాంప్రదాయంగా వస్తుందని శ్రీకృష్ణుని పూజిస్తూ పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఘట్‌కేసర్‌కు చెందిన యాదవ ఆడబిడ్డ సంగెం లక్ష్మీబాయి స్వాతంత్ర పోరాటంలో పాల్గొని సైమన్ కమీషన్ లాంటి కీలక ఘట్టాలలో తెగువ చూపి వీరవనితగా చరిత్రలో నిలిచారని ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా ఎంపీ ఈటల యాదవ సోదరి ప్రాముఖ్యను చాటేందుకు తప్పకుండా విగ్రహం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం సభ్యులు, నాయకులు, కౌసల్యనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు. బసవరాజుగౌడ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహదేవుని ఆలయంలో కార్తీక దీపోత్సవం

**కొడంగల్,నవంబర్ 4ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో కార్తిక దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్తిక మాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు శైవక్షేత్రాల్లో కార్తీక దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు.కార్తీక మాసం తొలి సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీమహదేవుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ పూజలు నిర్వహించారు.





దరఖాస్తులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికాగుప్తా, జిల్లా అధికారుల దృశ్యం

## ప్రజావాణికి 59 దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 59దరఖాస్తులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, రాధికగుప్తాలు పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను వెంటనే సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. వాటిని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆర్జీలను అధికారులు పెండింగ్‌లో పెట్టకుండ పరిష్కరించాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచుల అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్**

**తలకొండపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త** గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పులపాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అరెస్టు చేసిన సర్పంచులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.పెడింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటని రాష్ట్ర వ్యాప్తంగా ఆయాగ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి 1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ మేరకు సర్పంచుల పెండింగ్ బిల్లుల సాధనకై చలో హైదరాబాద్ ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చిన రాష్ట్ర సర్పంచుల సంఘం నేతలను మరియు ఆయా సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి నిర్బందించినట్లు సర్పంచులు బక్కికుమార్ లలిత జ్యోతయ్య వెంకటయ్య హైమవతి రమేష్ అన్నారు. అరెస్ట్ చేసిన సర్పంచులను వెంటనే విడుదల చేసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య చంద్రధన సర్పంచ్ కుమార్ వెం కట్రావుపేట సర్పంచ్ హైమావతి రమేష్ గట్టు ఇప్పలపల్లి సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్యలను ఏఎస్ఐ రవీందర్ రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టు చేయించడం జరిగింది.

## అవినీతి రహిత సమాజానికి కృషిచేయాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలను ప్రతిఒక్కరూ కృషి చేయాలని పవర్‌గ్రిడ్ జనరల్ మేనేజర్ దువ్వూరి లూసియస్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ వార్డు కార్యాలయం ఆవరణలో విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పాల్గొని అవినీతిపై మాట్లాడారు. పవర్‌గ్రిడ్ జీఎం లూసియస్, డిజిఎం ఎం.చంద్రశేఖర్‌రెడ్డిలతో పాటు అధికారులు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలపై తెలియజేశారు. చైర్‌పర్సన్ పావని మాట్లాడుతూ సమాజంలో అవినీతి నిర్మూలనకు కృషి చేయాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. అధికారులు, సిబ్బంది లంఛాలు డిమాండ్ చేస్తే ఏసీబీ, సీవీసీలకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. అవనితి పూర్తిగా నిర్మూలిస్తేనే దేశం అభివృద్ది చెందుతుందని, ప్రజలకు అవినీతి నిర్మూలనుపై పవర్‌గ్రిడ్ అధికారులు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా అవినీతి నిర్మూలనకు అందరూ తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మ, నానావత్ సురేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: ఏడిఈ

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** వినియోగదారులు ఎదుర్కొంటున్న కరెంట్ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈ వై.విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ సబ్‌డివిజన్ విద్యుత్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యుత్ సమస్యలపై ప్రజాప్రతినిధులు, ప్రజలు 13 వినతిపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ ఏడిఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ధరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించారు. పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి విచ్చేసి మున్సిపాలిటీలో కరెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నారపల్లి, మేడిపల్లి, పీర్జాదీగూడ ఏఈఈలు ప్రదీప్‌కుమార్, హరినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బందారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

# విద్యార్థుల కష్టాలు కళ్ళారా చూశాం

**అందుకే మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాం**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్‌లో సంబరాలు**



ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేస్తున్న విద్యార్థినులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 4) :** విద్యార్థుల కష్టాలు కళ్ళారా చూశాం.. గత ప్రభుత్వం హయాంలో విద్యారంగంలో ఎన్నో వైఫల్యాలతో నాణ్యమైన విద్య, మంచి భోజనం లభించలేదని, మెస్ చార్జీలు సరిపోక అవస్థల పాలయ్యారని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల వసతిగృహంలో విద్యార్థినీలకు పెరిగిన మెస్, కాస్మోటిక్ చార్జీలను అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి రాత్రి భోజనం చేశారు. రుచికరమైన వంటకాలు ఆరగించిన విద్యార్థులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ 17 సంవత్సరాల తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 2017లో ఏడు సంవత్సరాల తర్వాత పెంచితే కాస్మోటిక్ చార్జీల విషయంలో 2008 తర్వాత అంటే 17 సంవత్సరాల తర్వాత పెంచడం జరిగిందని గుర్తుచేశారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 చార్జీలు ఉండగా ప్రస్తుతం 1330 రూపాయలు అంటే 40 శాతం పెరిగిందని విద్యార్థులకు వివరించారు. 8 నుండి 10వ తరగతి వరకు రూ.1100 ఉన్న చార్జీలు రూ.1540 కి పెంచామని, ఇంటర్ ఆపైన రూ.1500 ఉన్న చార్జీ రూ.2100 లకు పెరిగిందని అన్నారు. కాస్మోటిక్ చార్జీల్లో కూడా 3 నుండి 7వ తరగతి వరకు 175 రూపాయలు పెంచామని అన్నారు. 8 నుండి 10వ తరగతి వరకు 275 రూపాయలు పెంచినట్లు తెలిపారు. బాలికలకే కాకుండా బాలురకు కూడా కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు వివరించారు. 3వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులకు 62 రూపాయలు ఉన్న కాస్మోటిక్ చార్జీలు 150 వరకు పెంచామని, 8 నుండి 10వ తరగతి వరకు 62 రూపాయలు ఉన్న చార్జీలను 200 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో విద్యను నిర్లక్ష్యం చేసిందని, ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ వరకు నిర్లక్ష్యం చేశారని అన్నారు. కేజీ టూ పీజీ విద్య మిథ్య అయ్యిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు అద్దె కొంపల్లో కాలం గడుపుతున్నారని, ఈ పరిస్థితులు గ్రహించి సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీకి 9 సంవత్సరాలు మౌళిక సదుపాయాలు, అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. గత ప్రభుత్వం యూనివర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా పెట్టారని, నియామక ప్రక్రియ చేపట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియామకాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, అందె మోహన్, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్, ఖదీర్, బాల్‌రాజ్ గౌడ్, మాధవులు, పురుషోత్తం రెడ్డి, జాంగారి రవి, తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, IBRAHIMPATAN, RANGA REDDY DISTRICT.**
**AT : IBRAHIMPATAN**
**O.S.NO.298 OF 2024**
**Between:**
**Jahangir Bee & others** ...Plaintiffs
**AND**
The Tahasildar, Ibrahimpatan Tahasil, & others ...Defendants
To:
All Concerned
Whereas the above named Plaintiffs filed the suit for Declaration to Declare the Plaintiffs as the Legal Heir of deceased Syed Nazeer, S/o. Late Syed Jaffar, he was died on 16-06-2018, the husband of the Plaintiff No. 1 and the Father of the Plaintiff No. 2 to 5 namely Syed Nazeer, S/o. Late Syed Jaffar was acquired the Open plot No. 35/1/A part, Plot NO. 35/B, a total admeasuring 130 Sq. Yards in Sy. No. 349/B, situated at Khalsa Ibrahimpatan village, Ibrahim patan Mandal, Ranga Reddy District, the Plaintiffs herein being the legal heirs to the person and estate of deceased Syed Nazeer, S/o. Late Syed Jaffar, and the said Suit is stands posted on 18-11-2024, Hence, if anybody is/are having any objection/s, they may appear before the above Hon'ble court on 18-11-2024 at 10-30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided on merits.
**// By Order of the Court //**
**TULUVA RAVIKIRAN, (TS 2072/2006)**
**Advocate**
Ibrahimpatan, R.R.District

## పటిష్టంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే : ఎంపిడివో రాధ



శిక్షణా కార్యక్రమంలో పాల్గోన్న అధికారులు

**నవాబుపేట నవంబరు 4, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను పటిష్టంగా నిర్వహించడానికి ప్రతి ఎన్యూమరేటర్ శిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీడీవో అనురాధ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్యూమరేటర్లకు ఒక రోజుశిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే అధికారులకు మండల ప్రజల పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు. సమీష్టి కృషితోనే సరైనా సర్వేను నివేదించ గలమని ఆమె అన్నారు. మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయని చెప్పారు. ఒకోఎన్యూమరేటర్‌కు 150, 175 వరకు కుటుంబాలు సర్వేకోసం కేటాయించినట్లు తెలిపారు. 77మంది ఎన్యూ మరేటర్లు, 8 మంది పర్యవేక్షకులు సర్వే కార్యక్రమంలో విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలో మొత్తం కుటుంబాలు 10820 ఉన్నాయని తెలిపారు. ఈనెల 6నుండి 30వరకు కొన సాగుతుందని ఆమె అన్నారు. అందరు అందుబాటులో ఉండి, ఎన్యూమరేటర్లకు పూర్తి వివరాలు తెలిపి, సర్వేకు సహకరించాలని ఆమె కోరారు. విద్యాధికారి అబ్దుల్‌రహమాన్, పర్యవేక్షకులు, ఎన్యూమరేటర్లు పాల్గోన్నారు.

## రైతు సమస్యల్ని పరిష్కరిస్తాం

**షాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** రైతు సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్ సంఘం ఎప్పుడు కృషి చేస్తుందని సంఘం జిల్లా సహకార్యదర్శి గిరిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డిలు అన్నారు. రైతు సమస్యలపై షాబాద్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం సంఘం నాయకులు, సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతు సమస్యల కోసం నిరంతర పోరాటం చేస్తున్న భారతీయ కిసాన్‌సంఘం మరింత బలోపేతం కావాల్సి ఉందన్నారు. గ్రామగ్రామాన కమిటీలు వేసి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను వెంటనే పరిష్కరమయ్యేలా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయానికి వెళ్లి నూతనంగా షాబాద్ ఏఈగా బాధ్యతలు చేపట్టిన కోటేశ్వరరావును శాలువా కప్పి సంఘం సభ్యులు సన్మానించారు. అలాగే మండలంలో రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చంద్రయ్య, కమిటీ సభ్యులు మల్లేష్, చంద్రబాబు, మహిళా ప్రముఖులు బేగరి వినోద, సత్యం, చిన్న య్య, కృష్ణ, అచ్చిని ఇందిరమ్మ తదితరులు ఉన్నారు.

## బీరప్ప దేవాలయ నిర్మాణానికి విరాళం



మాజీ జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి ఆహ్వానిస్తున్న నాయకులు

**షాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న మహంకాళి, బీరప్ప మల్లన్న నిర్మిస్తున్న దేవాలయానికి, మాజీ షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈనెల 11,13వ తేదీల్లో గ్రామంలో విగ్రహాల ప్రతిష్టపన కార్యక్రమానికి రావాలని గ్రామస్థులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, సుదా యాదయ్య, గోపాల్ ఉన్నారు.

## గాలికుంటు టీకాలు వేయాలి



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

**షాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** పశువుల పెంపకంలో జీవాల పెంపకందారులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పోతుగల్, ఏట్లఎర్రవల్లి గ్రామంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పశువులకు ముందస్తుగా గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయాలన్నారు. సీజనల్ వ్యాధులుప్రబలకుండా టీకాలు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులు తగదు
## మాజీ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్




పోలీసులు అరెస్ట్ చేసిన మండల సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న, తదితరులు

**పూడూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** శాంతియుతంగా నిరసనను చేయదలచిన తమను అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్రప్రభుత్వం దిగాలు కోరు తనానికి నిదర్శనంగా పరిగణించవచ్చని దేవనోనిగూడ మాజీ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర మాజీ సర్పంచులు సోమవారం హైద్రాబాద్‌లో శాంతియుత నిరసనకు పిలుపునివ్వగా, చెన్‌గోముల్ పోలీసులు పూడూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరళించారు. ఈ సందర్భంగా బుచ్చన్న మాట్లాడుతూ తమను అక్రమంగా ఇళ్లవద్దనే అరెస్టుచేసి పోలీంస్టేషన్‌ను తరళించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గత ఎడాది కాలంగా తాము చేసిన పనుల బిల్లులు చెల్లి ంచాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోక పోవడంతో అప్పుల బాధలకు తాళలేక కొందరు మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమ పదవికాలం పూర్తిఅయ్యి సూమారు పదినెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు చెలించకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియడంలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తమ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చంచారు

. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, మండల నాయకులు లక్కం సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, ఖదీర్, వీరన్న, దనుంజయ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నల అధోగతి

**-మాజీ జడ్పీటిసి అనురాధ పత్యనాయక్**



ఆమనగల్లు మార్కేట్‌యార్డులో వరిధాన్యంను పరిశీలిస్తున్న అనురాధపత్యనాయక్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**ఆమనగల్లు, నవంబరు 04, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రేస్ సర్కారు రైతన్నలకు ఇచ్చిన ఏఒక్క హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆమనగల్లు మండల మాజీ జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అనుభవరాహిత్యం, నియంతృత్వ ధోరణితో తెలంగాణ రైతాంగం అధోగతి పాలవుతుందని విమర్శించారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఏఒక్క హామీ కాంగ్రేస్ పాలనలో సంపూర్ణంగా చేపట్టలేకపోయిందని ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్, పార్టీ శ్రేణులతో కలిసి మాజీ జడ్పీటీసీ అనురాధపత్యనాయక్ సోమవారం ఆమనగల్లు వ్యవసాయ మార్కేట్ యార్డును సందర్శించారు. యార్డు ఆవరణలో ఆరబోసిన వరి ధాన్యంను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆమనగల్లు మార్కేట్‌యార్డులో ధాన్యం నిలువలకు భద్రత కరు వైందని వాపోయారు. విచ్చలవిడిగా పందులు సంచరిస్తూ ధాన్యం నిలువలను నాశనం చేస్తున్నాయన్నారు. అకాలవర్షాలతో ధాన్యంకు భద్రత లేకుండా లేకు ండాపోయిందని, దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కేసీఆర్‌పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి అన్ని విధాలుగా అండగా నిలబడి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దన్నారు. నేడు రైతులు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అనురాధపత్యనాయక్ కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లాలయ్యగౌడ్, గుత్తిబాలస్వామి, రమేశ్‌నాయక్, వెంకటేశ్, శివకుమార్, లండంయాదయ్య, కొమ్ము ప్రసాద్, గణేశ్ నాయక్, మద్దూరి ఆనంద్, మహేశ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పారదర్శకంగా వరి, పత్తి కొనుగోళ్ళు జరగాలి**
**కొనుగోళ్ళలో రైతులను ఇబ్బందు పెట్టొద్దు**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధానలక్ష్యమని తాండూరుఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం, మారెపల్లిలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం మొత్తం రైతుపై ఆధారపడిందని, అలాంటి రైతులను ఇబ్బందులకు గుర్తిచేయవద్దని అన్నారు. వరి, పత్తి కొనుగోళ్ళు పారదర్శకంగా జరగాలని, చిన్న చిన్న విష యాలకు రైతులను ఇబ్బందులకు గుర్తిచేస్తే సహించేదిలేదని అన్నారు. రైతు లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగు తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేకనే ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని, అటువంటి ఆటలు ఇకసాగవని హెచ్చరించారు. రైతులకు కావలసిన గన్ని బ్యాగులు, తాడుపాల్‌లు అందు బాటులో ఉంచామని అన్నారు.

ధాన్యం తూకము జరిగిన వారంలోపేరైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇట్టి అవకాశాన్ని రైతులుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, ఉమ్మడిరంగారెడ్డి డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట్ రాంరెడ్డి, డిఎస్ఓ మోహన్‌బాబు, తాండూరు డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య, మార్కెట్ కమిటి కార్యదర్శి లక్ష్మన్, మాజీ జడ్‌పిటిసి థారా సింగ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షుడు కొండపురం గోపాల్, నాయకులు జితేందర్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి ఉప్పరిమల్లేశం, కోటపల్లి బందెప్ప, డివైనర్సిములు, మైపూస్, మాజీ యంపిటిసి విద్యాసాగర్, పీటర్ యాదయ్య, విఠల్‌గౌడ్ పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**బొంరాస్‌పేట్, నవంబరు4, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అధ్వర్యంలో ఈ నెల 5వ తేదిన తమ డిఏ, పిఆర్‌సీ పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ నిర్వహిస్తూన్న ఛలో వికారాబాద్ ధర్నా కార్యక్రమంను బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ కుటుంబ సభ్యులు, అభిమానులు, క్రియాశీల సభ్యులు ధర్నా కార్యక్రమంకు అధిక సంఖ్యలో పాల్గోని తమ సమస్యల పరిష్కరాని, మనలోని ఐక్యతను చాటి ప్రభుత్వం ద్వార మన సమస్యలను పరిష్కరించుకునే దిశగా అందరం కదులుదాం అని ఈ కార్యక్రమంను విజయవంతం చేద్దామని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తపస్ సంఘం నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 04) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరి బస్వం, ముబారక్ అలీఖాన్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, చెన్నప్ప, సందీప్, రాము, వార్డు ఇంచార్జి మాధవులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సీతారాం నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్



సీతారాం నాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 04 :** ఫరూఖ్‌నగర్ మండలం కొంగగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ సీతారాం నాయక్ అనారోగ్యానికి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి సీతారాం నాయక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వైద్యులకు సూచించారు.

## ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో
**బిజెపి సభ్యత్వ నమోదు**

**పరిగి నవంబరు 4 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిజెపితోనే దేశాభివృద్ధి, దేశ ప్రగతి ఉందని, దేశంలోని యువత బీజేపీతోనే ఉన్నారని, వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఇన్చార్జ్ భాను ప్రకాష్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ , ఓబిసి మోర్చ ప్రధాన కార్య దర్శి కుందేల శ్రీశైలం, జిల్లా కార్యదర్శి పెంటయ్యగుప్తా, పరిగి టౌన్ ప్రెసిడెంట్ బాలకృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ టీ విజయ్ కుమార్, ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షులు టీవి నరసింహులు, పాల్గొన్నారు .

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

**-బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్**

**బొంరాస్‌పేట్, నవంబరు4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టులు చేయడాన్ని బొంరాస్‌పేట్ మండల బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్ ఖండిస్తున్నమని అన్నారు. మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వాలని గత సంవత్సరం నుండి ప్రభుత్వాని అడిగిన కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని సర్పంచ్‌ల కుటుంబాలు రోడ్డున పడేదాక ప్రభుత్వం స్పందించదా అన్నారు. శాంతియుతంగా నిరసనకు పిలుపునిచ్చిన వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని అయన ప్రశ్నించారు. పల్లెప్రగతి పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంకు ఈ ప్రభుత్వం తూట్లు పొడిచి నిధులను విడుదల చేయకుండా నిలుపు దల చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు అరెస్టులపర్వం కొనసాగుతుందని, రైతులు పండించిన వరిపంటను కొనుగోలు చేయాడానికి ఇప్పటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేయడంలేదని రైతులకు రైతుబంధు, రుణమాఫీ కాక పోవడంతో రోడ్డెక్కే పరిస్థితి ఏర్పాడిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కరం కోసం ఎప్పుడు ప్రజలకు మద్ధతుగా ఉంటుందని వారు ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు బయపడేదిలేదని అన్నారు. మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్ధతు ధర



ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న నాయకులు

**కొడంగల్, నవంబరు 4, ప్రభాతవార్త :** కొడంగల్ పిఏసీఎస్ చైర్మన్ శివ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, తహసీల్ధార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ అధ్వర్యంలో కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా లలోనే రైతులకు మద్ధతు ధర లభిస్తుందని, దళారులను నమ్మిరైతులు నష్టపోవద్దని వారు సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దొడ్డు రకం వడ్లకు ఎగ్రేడ్ రకం 2320 రూపాయలు, బిగ్రేడ్ ధర 2300 రూపాయాలు సన్న వడ్లను కూడ కొనుగోలు చేయడం జరుగుతుందని వారి తెలిపారు. సన్నరకం వడ్లకు ప్రభుత్వం అదనంగా ఐదువందల రూపాయాల బోనస్ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. విఓఎలు, అధ్యక్షులు లక్ష్మమ్మ, ఎపిఎం వెంకన్న, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నూతన టి.టి.డి చైర్మెన్ బి.ఆర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన రాఘవేందర్ గౌడ్, రితేష్‌గౌడ్

**మొయినాబాద్, నవంబరు, 04, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మెన్‌గా బి.ఆర్ నాయుడును ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి నార చెంద్రబాబునాయుడు నియమించారు, టిటిడి చైర్మెన్‌గా ఎన్నికైన బి.ఆర్ నాయుడును మొయినాబాద్ మండలానికి చెందిన సినియర్ రిపోర్టర్ చేగూరి రాఘవేందర్ గౌడ్, జూనియర్ ఆర్స్ రైడింగ్ గోల్డ్ మెడలీస్ట్ రితేష్ గౌడ్ హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మాణించి ఈ సందర్బంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, బి.ఆర్ నాయుడు ఈ సందర్బంగా మాట్లాడుతూ, ప్రత్యేకంగా నేను సమాజంలో చేసిన సేవలను గుర్తించి నాకు ఇంత పెద్ద బాద్యతలను ఇచ్చిన ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, సాక్షాత్తు భగవంతుని సేవ చేసే అదృష్టం ఎన్నో జన్మలకు సరిపడే పుణ్యమని, తిరుమల తిరుపతి దేవస్థాన అభివృద్దికి ప్రత్యేకంగా కృషిచేస్తామన్నారు,

ఈ సందర్బంగా సినియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు, లేరని, ఆంధ్రప్రదేష్ రాష్ట్ర ప్రభుత్వవ టి.టి.డి చైర్మెన్‌గా సరైన వక్తికే బాధ్యతలు ఇచ్చారన్ని, బి.ఆర్ నాయుడిని చెర్మెన్‌గా నియమించిన నిర్ణయం పట్ల రెండు తెలుగు రాష్ట్రలో ప్రజలు, ప్రత్యేకంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు, బి.ఆర్ నాయుడు ప్రజలకు చేసిన సేవలకు, ఆయన మంచితనానికి మెచ్చి ఆ భగవంతుడే అలాంటి వ్యక్తి సేవలు టిటిడికి ఎంతో అవసరమని సాక్ష్యాత్తు ఆ భగవంతుడే ఆయనను ఎంచుకున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మకమిటీలో సీనియర్‌లకు ప్రాధాన్యత నివ్వాలి



విలేకరులతో మాట్లాడుతున్న దావ ధనంజయ్య, ఎంఎ ఖలీల్

**ఆమనగల్లు, నవంబరు 04, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న ఇందిరమ్మ ఇళ్ళు పథకం కొరకు ఏర్పాటు చేస్తున్న కమిటీలో పార్టీకి విశేషంగా సేవలందిస్తున్న సీనియర్ క్యాడర్‌లకు సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు దావ ధనంజయ్య, బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షుడు ఎంఎ ఖలీల్ వాపోయారు. పార్టీ సీనియర్ క్యాడర్‌లను ఇందిరమ్మ కమిటీలకు వినియోగించుకుంటే పార్టీకి, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రత్యేక సమావేశమై మండలంలో ఇందిరమ్మ కమిటీ నియామకాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పార్టీకి నిస్వార్థంతో పనిచేస్తున్న సీనియర్‌లు సరైన గుర్తింపుకు నోచుకోలేకపోతున్నందుకు బాధగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కమిటీలో సీనియర్‌లకువిస్మరించడం శోచనీయమని, మరొక్కసారి ఆలోచించి సీనియర్ నాయకులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ముందుకు రఫీ, యాకూబ్, మల్లేశ్, పెంటయ్య, జీవన్‌నాయక్ ఉన్నారు.

## దుకాణాల సముదాయానికి వేలం పాట నిర్వహణ

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 4, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గల మున్సిపల్ వ్యాపార సముదాయ గదులకు వేలం పాట నిర్వహించినట్లు కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. రాజీవ్ గృహకల్ప కాలనీలోని మూడవ షట్టర్‌కు నిర్వహించిన వేలం పాటలో పోతురాజు సుధాకర్ దక్కించుకున్నట్లు తెలిపారు. నెలకు 5వేల 300 రూపాయలకు అద్దె చెల్లించే విధంగా వేలం పాటలో షట్టర్‌ను పొందినట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాట కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, గొంగళ్ల మహేశ్ కురుమ, నాయకులు నల్లవెల్లిశేఖర్, అఖిల్, బాల్‌రెడ్డి మున్సిపల్ సిబ్బంది తెలిపారు.

## పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా?

**రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి**




మాజీసర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

**కడ్తాల్, నవంబరు 04 ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచ్‌ల బాధలు వర్ణనాతీతమని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డిఅన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు, గృహ నిర్భంధాలు చేయడం హేయమైన చర్యని వారన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తాం

**ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి**



భాధిత కుటుంబానికి నివాళులు అర్పిస్తున్న మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:** అధైర్య పడొద్దు ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఇటివల అనారోగ్యంలో పెద్దేముల్ మండలం పాషపూర్ మాజీ సర్పంచ్ పూల్‌సింగ్, ఓమ్లానాయక్ తాండా చెన్యానాయక్ మృతిచెందడంతో సోమవారం వారి కుటుంబాలను పట్నం మహేందర్‌రెడ్డి పరామర్శించారు. భాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి, మారెపల్లి మాజీ సర్పంచ్ పి.బలవంతురెడ్డి, సీనియర్‌నాయకులు డివై నర్సిములు నారాయన్‌గౌడ్, మంబాపూర్ మాజీ సర్పంచ్ పి.ప్రకాశం, మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, యువ నాయకులు బిర్కట్ రఘు, సిద్దు అయ్యా, అగ్గనూర్ సంకేత్, కాంతు పాల్గొన్నారు.

## లింగన్‌పల్లి మట్టిరోడ్డుకు మరమ్మతులు

**దోమ, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రము నుండి లింగన్‌పల్లి గ్రామానికి వెళ్ళె మట్టి రోడ్డు బురద, గుంతలు ఏర్పడి గ్రామస్థులు రాక పోకడలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గ్రామస్థులు రోడ్డు బాగుచేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. గ్రామస్తులు వెళ్ళి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి తెలుపగా బిటి రోడ్డు నిర్మాణంనిదులు మంజురుకోసం ప్రతిపాదనలు పంపి నారు. ఇప్పటకి నిదులు మంజురు కాక పోవడంతోగ్రామస్తులు ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు ఇబ్బందులు భరించలేక రోడ్డు బాగు చేయాలని దోమ మాజీ యంపిపి అనుసూయ, వారి కుమారుడు రాఘవేందర్‌రెడ్డికి కోరారు. దీంతో గ్రామస్తుల విన్నపం మేరకు సోమవారం నాడు రాఘవేంర్‌రెడ్డి, తన స్వంత నిధులతో జెసిబి సహాయంతో లింగన్ పల్లి మట్టిరోడ్డు బాగు చేసేందుకు గ్రామకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతోకలిసి పనులు ప్రారంభించారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



ప్రత్యేక తరగతిలో చదువుకుంటున్న విద్యార్థులు

**జిల్లెడుచౌదరిగూడ, నవంబరు 04, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకుసోమవారంనుంచి ప్రత్యేకతరగతులు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. విద్యార్థులకు ఉదయం 8:30ల నుంచి 9:15ల వరకు సాయత్రం నాలుగు గంటల నుంచి ఐదుగంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె పెర్కొన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగాకృషి చేస్తున్నట్టు ఆమె తెలిపారు.